

## మన్మోహన్ సింగ్ మరణం భారత ప్రజలకు తీరనిలోటు

ప్రముఖుల నివాళులు

లోపలపేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 28, డిసెంబర్ 2024 | 8 పేజీలు




## తహశీల్దార్ కార్యాలయంలో 'చక్రం' తిప్పుతున్న రెవెన్యూ ఉద్యోగి

వివరాలు 2లో..

- తన పైరవీ పనులు చక్కబెట్టుకోవడంలో దిట్ట...
- గతంలో వీఆర్ఏ... ప్రస్తుతం జూనియర్ సహాయకులు
- పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారి నుంచి వసూళ్లు?...

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ క్రింది స్థాయి రెవిన్యూ ఉద్యోగి అన్ని తానై నడిపించాలని,అన్ని పనులు తన ద్వారానే అవుతాయన్న సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడంలో సక్సెస్ అయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత పనుల నిమిత్తం తహశీల్ కార్యాలయానికి వచ్చే వారి పనులు తన ద్వారానే ఆ పనులు పూర్తి కావాలని తహతహ లాడుతుంటాడని చర్చ జరుగుతుంది. ఒకవేళ తాను సిఫార్సు చేసిన పని కాకపోతే సంబంధిత రైతులను సైతం కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపించడంలో వెనకాడడట. దీంతో కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు పాలవుతున్నారని వినికిడి. వివరాల్లోకెళ్తే... మండల కేంద్రానికి కొద్ది దూరంలో ఉన్న ఓ గ్రామానికి చెందిన గతంలో వీఆర్ఏ గా పనిచేసి ప్రస్తుతం జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్నాడు. నాటి అధికార పార్టీ గ్రామస్థాయి నాయకుడి అండ దండలతో కొందరు రెవిన్యూ అధికారులను సైతం తన దారిలోకి తెచ్చుకొని పైరవీ పనులను చక్కబెట్టుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇతని నిర్వాహకం వల్ల పనులు చేసి పెట్టిన కొందరు రెవెన్యూ అధికారులు న్యాయ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.



- బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు గ్రామస్థులను పంపించిన కలెక్టర్...
- అంతకు ముందు హైదరాబాద్ లోని వీ లీవ్ ఇన్ బాంబు నైన్ మరియు ఐకీయ సందర్శన
- కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం సందర్శన..

## జిల్లాను పర్యాటకరంగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు మరియు ఇక్కడ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన , బెండలంపాడు, తుమ్మలచెరువు మరియు పూబెల్లిలో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో

2వ పేజీలో...



2లో

## విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పి

## నేరడ చింతకాని రహదారిలో కూలిన బ్రిడ్జి



చింతకాని సూర్య మేజర్ న్యూస్: కొనిజర్ల మండల కేంద్రం నుంచి చింతకాని మండల కేంద్రంకి వెళ్లే ప్రధాన రహదారిలో నేరడ ఊరి చివర్లో ఉన్న బ్రిడ్జ్ కల్వర్టు కూలిపోయింది. గత కొంత కాలంగా జరుగుతున్న రహదారి నిర్మాణాలకు అధిక తోడుతో మట్టి లారీల రాకపోకలకు రోడ్డు విపరీతంగా దెబ్బతిని అధ్వానంగా తయారైంది. కల్వర్టు బ్రిడ్జి కొంగటం వలన నేరడ చింతకాని రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## మోటర్ సైకిళ్లు ఢీ కొని ఇద్దరు మృతి

ముగ్గురికి తీవ్రగాయాలు..

7లో





2లో

## మురుగు కాలువ పూడ్చినందుకు జరిమానా

# జిల్లాను పర్యాటకరంగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






మొదటి పేజీ తరువాయి

అధికారులకు మరియు ఆయా గ్రామ సభ్యులకు పర్యాటకరంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు మరియు అవలంబించాల్సిన పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు మరియు వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత మరియు రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం మరియు పూబెల్లి గ్రామ సభ్యులు మరియు సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని ములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్లు, మంచెలు మరియు క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

**హైదరాబాద్ పర్యటన :**

దీనిలో భాగంగా బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి ముగ్గురు, నాయకపోడు కోయఫుడ్ క్రాఫ్ట్ నుండి ఇద్దరు, బె%శీ%డాలంపాడు బాంబు క్లస్టర్ నుండి ఒకరి తో కలిసిన బృందాన్ని అక్టోబర్ నెలలో హైదరాబాద్ తీసుకువెళ్లి అక్కడ చౌటుప్పల్ లో వి లివ్ ఇన్ బాంబు నైన్ ను సందర్శించి అక్కడ వెదురుతో చేసిన వివిధ రకాల వస్తువులు,కళాకృతులు, వెదురు ఇల్లు మరియు ఫర్నిచర్ ను పరిశీలించి, వాటిని తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాన్ని మరియు ఉపయోగించే పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ లోని లిరాయలసీమ రుచులులి హోటల్లో లితాళిలి ఆహారం ఎలా ఉంటుందో తెలియజేయడం కొరకు బృందం సభ్యులు తీసుకుని వెల్లి తాళి ఎన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి, వాటిని ఇటువంటి పాత్రల్లో ఇవ్వడం జరుగుతుంది, దాని యొక్క రేటు, తయారీకి ఉపయోగించే పదార్థాలు మరియు హోటల్కు వచ్చిన వారికి ఇచ్చే ఆతిథ్యం తదితర అంశాలను సభ్యులకు తెలియజేశారు. తదుపరి సభ్యులను లిఐ కీయలి తీసుకువెళ్లి అక్కడ గిరిజనులు చేయగలిగే ఫర్నిచర్, లైటింగ్ లాంప్స్ మరియు చేతి కళావృత్తుల ను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా కొత్తగా ఫర్నిచర్ చెయ్యవచో వాటికి ఎటువంటి ఫినిషింగ్ ఇవ్వవోచు మరియు వాటికీ రేటు ఎలా నిర్ణయించాలి, వస్తువులకు మార్కెటింగ్ ఎలా కల్పించాలి అన్న విషయాల గురించి సభ్యులు తెలుసుకున్నారు. కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా లోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రంలి పరిశీలనకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భద్రాచలం ఐటిడిఏ టిడిఎం, పెండాలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి 11 మందితో కూడిన సభ్యుల బృందంను తీసుకెళ్లడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులకు అధునాతన వెదురు తో తయారయ్యే కళాకృతుల తయారీ విధానం, వివిధ రకాల వెదురు, వాటిని కట్ చేసే విధానం, కళాకృతుల తయారీ విధానం, ట్రీట్మెంట్, వివిధ రకాల వెదురు ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఫినిషింగ్, మార్కెటింగ్ విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

# తహశీల్దార్ కార్యాలయంలో 'చక్రం' తిప్పుతున్న రెవిన్యూ ఉద్యోగి

మొదటి పేజీ తరువాయి

నిబంధనలకు విరుద్ధంగా భూ సంబంధిత పనులు చక్కబెట్టుకుంటున్నాడనే ఆరోపణలు రావడంతో మండలం నుంచి మకాం మార్చి విధులు పట్ల అలసత్వం వహిస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టా పాస్ బుక్ లో వ్యవహారంలో ధరణి 33 మాడ్యూల్ కు సంబంధించి ఓ ఇద్దరు రైతుల వద్ద ఓ ప్రైవేటు నెట్ సెంటర్ వ్యక్తి ద్వారా చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు పారదర్శకంగా పూర్తి చేసిన రైతులకు సంబంధించిన పనులు తానే చేసినట్లు చెప్పుకుంటూ లబ్ధిదారుల నుండి ఆర్థిక వసూళ్లకు పాల్పడుతున్నాడనే చర్చ జరుగుతుంది. నిబంధనల మేరకు రెవెన్యూ పనులకు అధికారులు తిరస్కరించిన పనులకు సంబంధించి ఆయా రైతులను రెచ్చగొట్టి కార్యాలయం ఎదుట ఆందోళనకు దింపిన సందర్భాలు ఉన్నాయని, ఆ రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో తాను మాత్రం కార్యాలయంలో కనిపించకపోవడం విశేషం. ఇతని నిర్వాహకాలను, వ్యవహార శైలిని కొందరు నాయకులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. కార్యాలయ నిర్వహణ పనులు ఎటువంటి ఆటంకం లేకుండా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మురుగు కాలువ పూడ్చినందుకు జరిమానా

**సూర్య ప్రతినిధి ఖమ్మం** : ఖమ్మం కార్పొరేషన్ 29వ డివిజన్ ప్రకాష్ నగర్ మెయిన్ రోడ్ లో డ్రైన్ పూడ్చి ప్లాట్ శుభ్రం చేస్తున్న యజమానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రు 5000.00 శుక్రవారం జరిమానా విధించారు. స్థానిక 29వ డివిజన్ ప్రకాష్ నగర్ మెయిన్ రోడ్డు పరుచూరి గోడౌన్ సమీపంలో జె వెంకటేశ్వర్లు నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ పూడ్చి ప్లాట్ శుభ్రం చేస్తుండటంగా, స్థానిక శానిటరీ జవాన్ సమాచారంతో నగర పాలక అధికారులు సిబ్బంది వెళ్లి ఇలాంటివి చేయవద్దని హెచ్చరించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా శానిటరీ సూపర్వైజర్ ఎం సాంబయ్య మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ సమయంలో యజమానులు నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ కాలువలను పూడ్చి పనులు చేపట్టి పక్కవారికి ఇబ్బంది కల్గిస్తే చట్టపరమైన చర్యలతోపాటు జరిమానా విధించటం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శానిటరీ జవాన్లు ఇటిక్యాల వెంకటేశ్వర్లు చందా నాగేశ్వరరావు, గుమ్మడి రమేష్లు పాల్గొన్నారుద

# లక్ష్మీ మరణం పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు

## బిఆర్ఎస్ జిల్లా నేత గిరిబాబుకు మాజీ మంత్రి పరామర్శ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాతృమూర్తి లకావత్ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. లక్ష్మి అకాల మరణం పట్ల మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మి కుమారుడు లకావత్ గిరిబాబు,వారి కుటంబ సభ్యులతొ ఫోన్ లొ సంభాషించి కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ధైర్యంగా ఉండాలని చెప్పారు. భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి గిరిబాబు కు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి




**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి సర్కిల్ ఆఫీస్ ను శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొదటగా మొక్కని నాటారు. సర్కిల్ ఆఫీస్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ,ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ,పెండింగ్ సమన్లు,వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని పనిచేయాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి, సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను అయన పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో డిఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతోపాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలన్నారు. చట్టాలను అధిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి తెలిపారు. త్వరలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు, సస్పెక్ట్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్ .వెంకటేశ్వర్లు, సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి ట్రైనీ ఎస్సై అఖిల, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



గ్రామపంచాయతీ జేఏసీ పిలుపులో భాగంగా టోకెన్ సమ్మె

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో కెన్ టోకెన్ సమ్మె నిర్వహించారు .టోకెన్ సమ్మె లో పాల్గొన్న కార్మికులు శుక్రవారం టేకులపల్లి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ఈసం మహేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు రేపు నిర్వహించే టోకెన్ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని కానీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 5 లక్షలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఇంకా తదితర డిమాండ్లతో జరుగుతున్న టోకెన్ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో నిరవధిక సమ్మెకు రాష్ట్ర జేఏసీ నిర్ణయం చేయబోతుందని వారు అన్నారు. కావున గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ గ్రామాలను పరిశుభ్రపరుస్తూ చాలి చాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని అన్నారు. టోకెన్ సమ్మెకు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు )నాయకులు అన్నాజీ, నాను, జినకా ప్రసాద్,నాగేశ్వరరావు .బాబు .ప్రశాంత్, నాగేందర్ చారి,లక్ష్మయ్య ,అశోక్ ,పాష తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 28, డిసెంబర్ 2024

# మన్మోహన్ సింగ్ మరణం భారత ప్రజలకు తీరనిలోటు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారత ప్రజలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, ఇల్లందు డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కె సారయ్య మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఒక అధ్యాపకుడిగా తన ప్రస్థానం మొదలు పెట్టి దేశం తలఎత్తుకొని నిలిచేలా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి,ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా భాదాకర మైనదని వారు ప్రచారం వ్యక్తం చేశారు.తన జీవితాంతం భారత దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించి భారత దేశం ఈరోజు గర్వించేంత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి మన్మోహన్ సింగ్ మరణం నిజంగా భారత దేశానికి పూడ్చలేని తీర్చలేని లోటని అన్నారు .నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, పనికి ఆహార పథకం, సమాచార హక్కు చట్టం, నిర్బంధ బాలికల విద్య లాంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా దివంగత పి వి నరసింహారావు హయాంలో వచ్చిన ఆర్థిక సంక్షోభం నుండి దేశాన్ని గట్టేక్కించిన దీశాలి, ఎన్నో పాలన పరమైన సంస్కరణలతో దేశాన్ని సమన్నత స్థానంలో నిలబెట్టిన పాలనాకోవిధులు మన్మోహన్ సింగ్ మరణం పట్ల మా ప్రగాఢ సానుభూతి విచారం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడత ఐలయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాసశ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, కొంగర వెంకటేశ్వర్లు, కొరిమి సుందర్, సంజీవ చారి, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బొల్లి కొమరయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# త్రివేణిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా వారి చిత్రపటానికి పూల మాలవేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశం ఆర్థిక పురోగతి ప్రణాళిక రూపకర్తను, మార్గదర్శిని కోల్పోయిందని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ఎగొల్లపూడి వీరేంద్ర చౌదరి అభిప్రాయాన్ని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి. సురేష్, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఫాతిమా మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన బహుముఖ మేధావి డాక్టర్ మన్మోహన్ సింగ్

**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన బహుముఖ



మేధావి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచనసమితి రాష్ట్ర కార్యదర్శి భానతి మోజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, అనేక పదవులతో కీర్తి గాంచి ఆర్థికశాఖా మంత్రిగా, ప్రధానిగా దేశాభివృద్ధిలో ప్రపంచ స్థాయిలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు.దేశాభివృద్ధి కొరకు వివిధ హోదాల్లో ఆయన అందించిన సేవలు ఎనలేనివని అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేసి దేశ ఆర్థిక వ్యవస్తను బలోపేతం చేసిన దీశాలి అని అన్నారు.భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. ప్రపంచం మెచ్చిన రాజనీతిజ్ఞుడిగ పేరు పొందిన మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితిలో ప్రధాని పీవీ నరసింహారావు ఇచ్చిన స్వేచ్ఛ తో ఆర్థిక మంత్రిగా అపర చాణిక్యుడుగా అవతారం ఎత్తి ఆర్థిక సంస్కరణల కు అంకురార్పణ చేసి దేశ ప్రగతిని సాధించిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని రాంపురం గ్రామపంచాయతీ పాత దండ గ్రామంలో ని అయ్యప్ప స్వామి మాలదారులు శుక్రవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గురుస్వాములు భూక్య జగన్, పద్మావత్ గంగా ప్రసాద్, బానోత్ శ్రీను, జంగిలాల్, వెంకటేష్, రమేష్ ఆధ్వర్యంలో స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించారు

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సతయ్యనారాయణ (చిన్ని)



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ పరిధిలోని త్రీ టౌన్ సెంటర్ లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సతయ్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో (యు.పి.ఎ ) కుటమి లో భారతదేశ ప్రధాన మంత్రి గా ఉండీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కళను సుసాధ్యం చేసిన మన్మోహన్ సింగ్ ని చిరకాలం గుర్తుంచుకుంటుందన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీని తన గౌరవప్రదమైన ప్రవర్తన, ప్రజా సేవ పట్ల నిబద్ధత, ప్రగాఢ జ్ఞానం , వినయం కోసం చరిత్ర ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు . "ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలను అయన చేపట్టారన్నారు . ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం , ప్రతి భారతీయుడి జీవితాలను ఉద్ధరించడానికి అంకితభావం యొక్క వారసత్వాన్ని అందించారు. సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట సాంకేతిక నిపుణుడిగా , తరువాత భారతదేశ ప్రధానమంత్రిగా పదవీకాలం గుర్తుండిపోతుంది. తన దృఢమైన నాయకత్వానికి, దేశ సంక్షేమం కోసం నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు .డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.డాక్టర్. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని .వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్నికోనేరు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, శ్రీరాములు , పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికీ తీరని లోటు.. ఎం ఎల్ ఏ జారె ఆదినారాయణ





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** భారత దేశ మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికీ తీరని లోటు అని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు మండల పరిధిలోని గండగులపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప నాయకుడు దేశం కోల్పోవడం బాధాకరం అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆనాడు యూపీఏ కూటమిలో భారతదేశ ప్రధానమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయినటువంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయి ముద్ర వేసుకున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు ప్రతి ఒక్కరూ ఇటువంటి మేధావుల బాటలో నడిచి దేశం కోసం ఏదో ఒకటి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి దారి చూపిన దర్శనికుడు మన్మోహన్ సింగ్

### ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులలో భారతదేశాన్ని పటిష్ట స్థానంలో నిలిపి ప్రపంచ దేశాలకు దారి చూపిన దార్శానికుడు మన్మోహన్ సింగ్ అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. దేశమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణ వార్తను తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందులోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డానియల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ కమిటీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేమని అన్నారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయన్నారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని,ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని వెల్లడించారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పార్టీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్, మండల అధ్యక్షులు పులి సైదులు, మండల కార్యదర్శి ఆర్ఎం కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గుడివాడ వీరభద్రం, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశ్వర్లు, మహబూబ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నందకిషోర్, ఉల్లింగ సతీష్, మహిళ పట్టణ అధ్యక్షురాలు గడిపల్లి స్వరూప, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు పాయం కృష్ణ ప్రసాద్, పూణెం సురేందర్, జానీ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం - జె బి శౌరి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి సభ్యులు జేబీ శౌరి అన్నారు. శుక్రవారం జిల్లా డిసిసి కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్టత నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరును సమూలంగా మార్చివేసిన గొప్ప దాసినికుడు అని తెలియజేశారు.ఆర్.బి.ఐ గవర్నర్ గా పనిచేసి దేశ ఆర్థిక అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన నాయకుడు గడ్డం రాజశేఖర్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, జిల్లా నాయకులు హరి సింగ్, సముద్రాల శీను, రాందాస్, గాండ్ల సురేష్, నరసింహారావు, లక్ష్మయ్య, కొంటె శీను, మురళి, దిలీప్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 28, డిసెంబర్ 2024

# మాజీ ప్రధాని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కొడకండ్ల



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహసింగ్ మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. భరత జాతి మహోన్నతమైన నాయకుడిని కోల్పోయనందుకు శోకతప్త హృదయాలతో ఆయనకు నివాళులు అర్పిస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రపంచానికి విలువలతో కూడిన ఆర్థిక విధానాలు అందించారని. భారతదేశం ఈనాడు ప్రపంచం పటం లో బలమైన ఆర్థిక శక్తిగా నిలవటానికి వారి కృషే అన్నారు. అలాగే అనేక ఉపాధి రంగాలను సృష్టించి యువతకి భవిషత్తు ప్రసాదించారని. తనదైన శైలిలో భారతదేశం లో ఆర్థిక విప్లవన్నీ తెచ్చారన్నారు. వారి నాయకత్వంలో రాజకీయ ఆర్థిక సుస్థిరత వర్ధిల్లిందని అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వారికీ పరలోక ప్రాప్తి కలగాలని భగవంతుడిని ప్రాదిస్తున్నానని తెలిపారు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, టీజేఎఫ్, న్యూడెమోక్రసీ, బిఎస్.పి, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ఆయనకు నివాళు లర్పించారు.

# మన్మోహన్ సింగ్ మృతిపట్ల కూనంనేని సంతాపం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాప వ్యక్తం చేసిన కమటం నరేష్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్ ) –** మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువసేన నాయకులు కమటం నరేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ భారతదేశానికి రెండు పర్యాయాలుగా ప్రధానిగా సేవలందించి ఆర్థికమంత్రిగా ఆర్థికమంత్రిత్వశాఖ ప్రధాన సలహాదారుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి అత్యున్నతస్థాయి బాధ్యతలు నిర్వహించి...దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణలను, సేవలనందించి గతరాత్రి దివికెగిన మహనీయుని పవిత్రాత్మకు శాంతిచేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండబత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి,తోట నాగయ్య, నర్సయ్య, రమణారెడ్డి, చెన్నూరి వీరభద్రమ్,కుసుకుంట్ల శ్రీనివాసరెడ్డి, గంగారెడ్డి, పినికేశి, గొడుగు వెంకన్న, శ్రీనివాసరెడ్డి,తిప్పరెడ్డి రామిరెడ్డి,బద్దం శ్రీనివాసరెడ్డి, వేణు, రాజశేఖర్ రెడ్డి,భిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప నాయకుణ్ణి కోల్పోయింది

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర త్రివేది, రైల్వే బోర్డ్ మెంబెర్, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. భౌతికంగా వారు మనకు దూరం అయినా, ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు, చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటాయాన్నారు. ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, బాల పాసి, మైనారిటీ గౌస్, జానీభాయ్, ఫయాజుద్దీన్, వెంకట్ యాదవ్, కున్సోత్ కిషన్, బోదాసు కనకరాజు, అజ్మీరా మంగ్య, జల్లి కిరణ్, పాల్గొన్నారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధానికి ఉపాధ్యాయుల ఘన నివాళి




**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని దమ్మపేట సెంటర్ లోగల త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి గణ నివాళి అర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పాఠశాలలోని ఉపాధ్యాయులంతా కలిసి పూలతో అంజలి ఘటించి. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు, సి ర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ గారు మన్మోహన్ గారి పట్ల సంతాపం తెలియజేయగా ఈ కార్యక్రమంలో కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి. కవిత గారు, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# న్యూ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూత

**300 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ**

**లెప్రసి రోగులకు బట్టలు పంపిణీ**

**పలువురు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత**

**శ్రీనివాస్ కాలనీ క్రీస్తు సంఘం ప్రార్థన మందిరంలో కార్యక్రమం నిర్వహణ**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )–** నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు శ్రమించిన క్రీస్తు సంఘం సేవకులు డాక్టర్ చుక్కా జాకబ్, ఆశీర్వాదమ్మ ఆదర్శ దంపతులని, వారి సేవలు మరవలేనివని న్యూ లైఫ్ సొసైటీ చైర్మన్ సాలి భాస్కర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో క్రీస్తు సంఘం ప్రార్థన మందిరంలో డాక్టర్ చుక్కా జాకబ్, ఆశీర్వాదమ్మ జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు.ఈ సందర్భంగా సాలి భాస్కర్ మాట్లాడుతూ "డాక్టర్ చుక్కా జాకబ్, ఆశీర్వాదమ్మ దంపతులు అనేక బాధితులకు జీవిత స్ఫూర్తి నింపారు" అని అన్నారు. అనాధలు, అభాగ్యులకు ఆశ్రయం కల్పించడంతో పాటు క్రీస్తు సిద్ధాంతాలను ప్రజలందరికీ చేరవేసే క్రమంలో వారు తమ జీవితాన్ని అంకితం చేశారు. "వారి త్యాగం, నిస్వార్థ సేవలు సమాజానికి గొప్ప ఆదర్శం" అని కొనియాడారు.ఆ దంపతుల నేతృత్వంలో సేవా కార్యక్రమాలలు దేశ, విదేశాలలో వ్యాపించింది అని అన్నారు. వారి కృషి ఫలితంగా వేలాది కుటుంబాలు ఆధ్యాత్మికంగా, సామాజికంగా శ్రేయోభివృద్ధి సాధించాయని వివరించారు. అనంతరం సాలి భాస్కర్ ప్రతి ఏడాది క్రిస్మస్ కానుకగా నిర్వహించే సేవ కార్యక్రమాలలో భాగంగా కుష్టి వ్యాధిగ్రస్తులు, వితంతులు, వృద్ధులు 300 మందికి 18 రకాల నిత్యవసర సరుకుల కిట్/పంపిణీ చేసి, దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రదర్ జాస్ రత్నం, బ్రదర్ వి. సహదేవుడు, బ్రదర్ చుక్కా నవీన్, డాక్టర్ చుక్కా జాకబ్, ఆశీర్వాదమ్మ కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ కాలనీ క్రీస్తు సంఘం సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానికి బార్ ఘన నివాళి




**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )–** దేశానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళు లర్పించింది. అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం న్యాయవాదుల అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, "డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి దిశగా కొత్త పుంతలు తొక్కించిన నాయకుడు. ఆయన సేవలు భారత దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు కె. పుల్లయ్య, సింగు ఉపేందర్, మునిగడప వెంకటేశ్వర్లు, కె.వి. శేషవతారం, మారపాక రమేష్ తదితరులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.ఆర్. రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవి, ఎం.డి. సాదిక్ పాషా, నల్లమల్ల ప్రతిభ, ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ అహ్మద్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కారం రవి, నాయకులు చల్లా పుల్లయ్య, యాదాల వెంకన్న, వనమా శ్రీను, కటారి రాజబాబు, దారా ప్రదీప్, షేక్ అనీఫ్, ఖాదర్ బాబా, ముస్తఫా, నందిగామ రమేష్, నాగరాజు, సురేష్, వెంకటేశ్వర్లు, మహేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ డిసెంబర్ 27:**
ఖమ్మం నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం మారబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం వ్యవస్థాపకులు కాశబోయిన అనంత రాములు, పతానపు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల నాగేశ్వరరావు, పిట్టల వెంకట నర్సయ్య, మత్స్య శాఖ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు,కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్,జర్నలిస్టు పెరబోయిన తిరుపతి రావు, ములకలపల్లి సంఘమేశ్వరరావు,గోల్కొండ అంజయ్య,నర్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి యం చర్చిలలో వినుకొండ శ్రీనివాస్ దంపతులకు శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 27 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గల రెండు ఆర్ సి యం చర్చిలలో చర్చిల సంఘస్తుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలలో భాగంగా సంఘస్తులు ప్రేమ విందును ఏర్పాటు చేసి పెద్ద కోరుకొండి విచారణ గురువులు ఫాదర్ జోజి కి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు దంపతులకు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ , పెద్దకోరుకొండి విచారణ గురువులు జోజికి తాళ్లూరు వెంకటాపురం ఆర్ సి యం చర్చి సంఘస్తులకు మరియతల్లి సభ్యులకు యూత్ పిల్లలకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘస్తులు మాట్లాడుతూ శ్రీనివాసరావు దంపతులకు సన్మానం చేయటం మాకు ఆనందంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘస్తులు కందిమళ్ల సామేలు, పారా ప్రకాశం, వినుకొండ జయరాజు, వినుకొండ రాంబాబు, మర్శకట్ల రామారావు, వినుకొండ రాంబాబు (ఇంజనీర్),వినుకొండ దేవసహాయం, కందిమళ్ళ సుదర్శన్ , కందిమళ్ళ నరేష్, మర్శకట్ల విష్ణు, కందిమళ్ళ సురేష్ ,వినుకొండ సుందరరావు,మర్శకట్ల దేవిడ్, పారా అనిల్, పారా చైతన్య, బీరెల్లి రామకృష్ణ, గోపాల మిత్ర కందిమళ్ళ విజయ భాస్కర్, కందిమళ్ళ,పుల్లారావు, జోజి,ప్రకాశం,మహిళలు బీరెల్లి రాహేలు, వినుకొండ అంతోనమ్మ, కందిమళ్ళ, మరియమ్మ, మర్శకట్ల మేరమ్మ,పారా రాణిమ్మ, పారా సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

## - నివాళులు అర్పించిన పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 27 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మర్శకట్ల మరి యమ్మ అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య మరియమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు నర్వనేని వెంట బి ఆర్ ఎస్ కార్యకర్తలు వినుకొండ కోటేశ్వరరావు వినుకొండ సుందర్రావు వినుకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సంతాపం వ్యక్తం చేసి,వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించినరు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ మొదట ప్రధానమంత్రి పివి నరసింహా రావు మంత్రి వర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా సంస్కరణలను అమలుచేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారు. 2004 నుండి 2014 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. వారి మరణం దేశానికి తీరని లోటు అని మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సత్తుపల్లి శాసన సభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కామల్ పాషా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మర్శకట్ల మరియమ్మ మృతి విషాదకరం

## - గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 27 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటా పురం గ్రామానికి చెందిన మర్శకట్ల మరియమ్మ అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు మరియమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరియమ్మ మృతి విషాదకరమని వారి కుటుంబంతో మాకు మంచి పరిచయాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు జొన్నలగడ్డ బాలరాజు వారి కుటుంబ సభ్యులు వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తోటకూరకు శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 27 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం ఆర్సిఎం చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరావుకు ఆర్.సి.యం చర్చ్ సంఘస్తులు శాలువాలతో శుక్రవారం ఘన సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క సమస్యపై స్పందిస్తూ మీకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వారికి భరోసా కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు జొన్నలగడ్డ కృష్ణయ్య వారి సతీమణి జొన్నలగడ్డ మరియమ్మ యూత్ సభ్యులు సంఘస్తులు కలసి ఆయనకు శాలువాలతో సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సోంబత్తిని సిల్వ రాజ్ మాజీ ఎంపీటీసీ మహిళా సభ్యురాలు మర్శకట్ల మేరమ్మ దర్గయ్య,జొన్నలగడ్డ కృష్ణయ్య మరియమ్మ దంపతులు, జొన్నలగడ్డ యాకోబు జొన్నలగడ్డ యోహాను జొన్నలగడ్డ శ్రీకృష్ణ మర్శకట్ల రాంబాబు జొన్నలగడ్డ బాలరాజు సోంబత్తిని కృష్ణ జొన్నలగడ్డ అనిల్ కందిమల్ల శాంతయ్య మర్శకట్ల దావీదు, మర్శకట్ల వీరయ్య, జొన్నలగడ్డ జయరాజు జొన్నలగడ్డ రాము జొన్నలగడ్డ లక్ష్మణ్ యూత్ సభ్యులు సంఘస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి నివాళి....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్,:-**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల గాంధీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ ఓర్స్ వీరభద్రం ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. రిజర్వు బ్యాంకు చైర్మన్ గా ఆర్థికమంత్రిగా దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదు అని చరిత్ర పుటలలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తు చేశారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచిదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత ఒక్క మన్మోహన్ సింగ్ దేనని పేద ప్రజల కోసం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున కూరపాటి రామ్ మోహన్ రాజు వంగూరి రమేష్ కాసిం సాహెబ్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత



**వైరా టౌన్(సూర్య న్యూస్):- డిసెంబర్ 27**
మండల పరిధిలోని పాలడుగు,గొల్లెనపాడు గ్రామాల్లోని జివిఎస్ఎస్ డేకేర్ సెంటర్ల లో చదువుకుంటున్న సుమారు 160 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తాడేపల్లి మానస చేతుల మీదుగా దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ గుండెపోగు జాన్,సె ంటర్ల ఇంచార్జి మోదుగు వినోద్ కుమార్, గంజి రోజమ్మ,సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, సుందర్ రావు,టీచర్లు నవీన్ కుమార్,మ హబూబ్ బి,మణి, బేబీ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన డాక్టర్ వాసిరెడ్డి



మధిర, సూర్య మేజర్ న్యూస్,

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. మొదటగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సభలో పలువురు మాట్లాడుతూ దేశ రాజకీయ యవనికపై ఒక శకం ముగిసిందన్నారు. కుదేలైన భారత ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మంత్రిగా గాడిలో పెట్టిన సంస్కరణల రూపశిల్పి.. ప్రధానిగా ప్రగతిపథంలో పరుగులు తీయించిన ఆర్థికవేత్త ఇక లేరని మౌనమే భాషగా ఉంటూనే రెండు పర్యాయాలు.. దేశాన్ని సమర్థంగా పరిపాలించిన రాజనీతిజ్ఞుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇక లేరు అన్న వార్త చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు. ఈ సంతాప కార్యక్రమములో రాష్ట్ర టీడీపీ నాయకులు చేకూరి శేఖర బాబు మదిరపట్టణ టీడీపీ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి సీనియర్ టీడీపీ నాయకులు పాశం రామనాథం సట్టు వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి రాయప్ప.

## సింగరేణి గ్రామానికి చెందిన గాయకుడు ఆదేర్ల శంకర్‌కు గాన కోకిల అవార్డు...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి డిసెంబర్27) సామాజిక కార్యకర్త,కళాకారుడు సింగరేణి గ్రామానికి చెందిన ఆదెర్ల శంకర్‌కు"గాన కోకిల" అవార్డు అందుకున్నారు. ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ తెలంగాణ ఉద్యమ కళాకారులకు"గాన కోకిల" అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంను శుక్రవారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్‌లోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించింది. ఈ అవార్డుల కార్యక్రమంలో అనేక సామాజిక స్పృహ గల పాటలు రచించి,స్వయంగా స్వరకల్పన చేసిన ఆదెర్ల శంకర్ ప్రతిభ గుర్తించిన సంస్థ గాన కోకిల అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డును ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షులు శంకర్రావు,సీపీఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డి చేతుల మీదిగా అందుకున్నారు.

## ఆర్థిక మేధావిని దేశం కోల్పోయింది

**- టి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరవరపు జగదీష్**

వైరాసూర్య మేజర్ న్యూస్:




దేశ ఆర్థిక మేధావి సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని టి యు ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరవరపు జగదీష్ ఆవేదనతో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్.బి.ఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక మంత్రిగా, నూతన సంస్కరణలను ప్రవేశపెట్టిన మేధోసంపన్నుడు అన్నారు. దేశ ప్రధానిగా పదేళ్ల సుదీర్ఘ పాలనలో దేశ అభివృద్ధికి పాటుపడిన పాలనా దక్షకుడు అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన మహనీయుడని తెలిపారు. మృదుస్వభావి నిరాంబారుడు అజాతశత్రువు అయినా మన్మోహన్ సింగ్ ప్రతిపక్షాల నుండి కూడా ప్రశంసలు పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడని ప్రశంసించారు. ఈవిషాద సమయాన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ఆర్థిక మేధావికి ఇచ్చి గౌరవించాలని టి యు ఎస్ ప్రతినిధి గౌరవరపు జగదీష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్

**– మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల నివాళులు అర్పించిన ఎం.పి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటం కు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లతో కలిసి మాట్లాడారు. ఈ దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయామని వారు లేని లోటు చాలా స్పష్టంగా దేశానికి కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తుందని వారు లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఇలాంటి మహోన్నత నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించించారని ఒక సామాన్య కుటుంబం నుంచి గొప్ప ఆర్థిక వేత్తగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా ఈ దేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని వారి కృషి ఈ దేశం ఎప్పటికీ మరవబోదని వారు చేసిన సేవలను కొనియాడారు.. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ,రేపటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి మూడవ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తూ వారం రోజులపాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా,యువజన, ఓ.బి.సి,ఎస్సి, కిసాన్ కాంగ్రెస్,మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓ.బి.సి.సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,పి.సి.సి సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎం.పికార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ ,మిక్కిలినేని మంజులనరేందర్, జిల్లా ఐ.ఎన్.టి. యు సి కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం.డి.వై పాషా,జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ, బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు నుకారపు వెంకటేశ్వరరావు, బోజెడ్ల సత్యనారాయణ, కమతం రామక్రిష్ణ, తూములూరి లక్ష్మీ నరసింహారావు, వాసిం భాయ్, మహమూద్, దొడ్డా ప్రవీణ్,నారపోగు సుదర్శన్, దేవపొంగు సుదర్శన్, ఫజల్, ఆలె సాయికిరణ్, మంకెన వాసు ,తుపాకుల వెంకన్న, భానోత్ ఉత్తేజ్,కందుల శ్రీను, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,భవాని,సమీరా, జ్యోతి,పర్వత శ్రీను, పేరం యశ్వంత్, ఫరీద్ ఖాద్రి, రమణ, భాస్కర్,దుంపల రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):





మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హోదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ....దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయిందన్నారు. 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారని తెలిపారు. 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని మంత్రి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారని తెలిపారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుందన్నారు. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరిందన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారని మంత్రి గుర్తు చేశారు. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం, అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారని మంత్రి సూచించారు. దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగేనని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయాంలో ఆధార్ పథకం ప్రారంభించారని అన్నారు. ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయిందన్నారు. సంతాప కార్యక్రమంలో తుళ్ళూరి బ్రహ్మయ్య,మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వంచించిన యువకుడి ఇంటి ముందు దీక్ష

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



ప్రేమ పేరుతో వంచించి సహజీవనం చేసిన వ్యక్తి మరో పెళ్లి చేసుకోబోతున్నాడనీ ఆరోపణతో యువకుడి ఇంటి ముందు అందోళన చేస్తున్న సంఘటన మండలంలోని సింగారాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే...నల్లగొండ జిల్లా పెద్దాఅడసరలపల్లి మండలంలోని అంగడిపేటకు చెందిన అనితా అనే యువతినీ సింగరాటుపాలెం గ్రామానికి చెందిన అనుమోలు.సుదీర్ హైద్రాబాద్ లో పరిచయమయ్యారు. అదికాస్తా ప్రేమగా మారి 5నెలలుగా సహజీవనం చేసి తను అమెరికా వెళ్లి వచ్చిన అనంతరం ఏమాత్రం పట్టించుకోకుండా ,ఫోన్ చేస్తే స్పందించ కుండా నెంబర్ ను బ్లాక్ లిస్టులో పెట్టినట్లు ఆమె ఆరోపిస్తోంది. గత రెండు నెలల నుండి సుదీర్ కి పెళ్ళిచేయుటకు ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిన వెంటనే ప్రేమ విషయం సుదీర్ కుటుంబ సభ్యులకు తెలియ చేస్తే పెద్దల సమక్షంలో పరిష్కరించుకుందామని తప్పించుకుతున్నారు. తనకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే వుంటానని చెప్పటం తో ఇంటికి తాళ్ళం వేసి వెళ్లిపోయారని నాకు న్యాయం చేయలని న్యాయం జరిగే వరకూ ఇక్కడే వుంటానని గ్రామస్తులు,పోలీసు లు న్యాయం చేయలని కోరుకుంటుంది.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ...

-రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్, -ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని



తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు .ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోటర్ సైకిళ్లు ఢీ కోని ఇద్దరు మృతి

## -నల్గురికి తీవ్రగాయాలు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్27)మండల పరిధిలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గాని మూల మార్పు దగ్గర ఎదురెదురుగా వస్తున్న మోటర్ సైకిళ్ళు ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నల్గురికి తీవ్రగాయాల్కైన ఘటన శుక్రవారం కారేపల్లి మండలం ఉసిరికాయల పల్లి ఓపెన్ కాస్ట్ బొగ్గు గని సమీపంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల మల్లయ్య(40)తో పాటు మరో ఇద్దరు టీవీఎస్ ఎక్సెల్ పై ఇల్లందు వెళ్తున్నారు. ఇల్లందు నుంచి కారేపల్లిలో పల్సర్ వాహనంపై టీ.లక్ష్మన్ తో మరో వ్యక్తి వస్తున్నారు. ఉసిరికాయలపల్లి ఓసీ మూలమలుపు వద్ద




ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ కొట్టాయి. ఈప్రమాదంలో ఎల్లావుల మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మారు తి వెంకటేశ్‌కు తీవ్రగాయాల్కై అపస్మారక స్థితిలోకి వెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందాడు.మరో ముగ్గిరికి సైతం గాయాలు కావటంతో అందరికి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఎన్.రాజారాం సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్న

## :- వైరా మండల కాంగ్రెస్ నాయకులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేసినారు.ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తు చేస్తున్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో ఒడుదోడుకలు అనుభవిస్తూ దేశ ప్రధాని కాక ఎదిగి దేశ ప్రధానిగా ఎన్నో సేవలందించారు ఆర్బిఐ గవర్నర్గా, రాజ్యసభ సభ్యునిగా, దేశ ఆర్థిక మంత్రిగా పి.వి నరసింహారావు గారి మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉందంటే దీని వెనక మన్మోహన్ సింగ్ గారి కృషి కష్టం ఎంతగానో ఉందని దేశ ప్రజలు గర్వంగా చెప్పుకోదగ్గ స్థాయికి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రయాణం కొనసాగిందని వారు నేడు లేకపోవడం దేశానికి తీరని లోటని వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.డి.కే.రత్నం, జిల్లా నాయకులు పొదిలి హరినాథ్, కోసూరి శ్రీను, పొట్టపల్లి శ్రీను, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్, పణితి శ్రీను, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్ మిట్టపల్లి శ్రీను, కన్నెగంటి హుస్సేన్, కర్నాటి హనుమంతరావు, కొల్లు రమేష్, లక్ష్మయ్య, వసంతరావు, పోలా శ్రీను, సయ్యద్ అన్వర్, రాయల పుల్లయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, తెళ్ళూరి వీరయ్య ,బొర్రా గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినదేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పో యిందన్నారు.వారు లేని లోటు చాలా స్పష్టంగా దేశానికి ,కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తుందని అన్నారు.వారు లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని, ఇలాంటి మహెూన్నత నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించిం చారని గుర్తు చేశారు. సామాన్య కుటుంబం నుంచి గొప్ప ఆర్థిక వేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగాదేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని అని,వారి కృషి దేశం ఎప్పటికీ మరవబోదని చేసిన సేవలను కొనియాడారు.నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి మూడవ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తూ వారం రోజులపాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా,యువజన,ఓబీసీ,ఎస్సి, కిసాన్ కాంగ్రెస్,మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు,పీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టయ్య బంజరు,పుల్లయ్య బంజరు గ్రామాల సమస్యల పై ఎమ్మెల్యే దంపతులకు వినతి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 27 :**
మండల పరిధి కిష్టయ్య బంజరు,పుల్లయ్య బంజరు గ్రామాల సమస్యలు తీర్చండి ఎమ్మెల్యే దంపతులకు శుక్రవారము సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ,రాగమయి దయానంద్ ని కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుపులేటి శ్రీనివాస్ మరి కొందరు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానాంధ్ దంపతులకు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా గతం లో కిష్టయ్య బంజరు పుల్లయ్య బంజరు గ్రామాలు కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ లో ఉన్న సంగతి పాఠకులకు విదితమే. గత బి ఆర్ ఎస్ పార్టీ పాలకులు ఎన్నికల ముందు ఈ రెండు గ్రామాలను నూతన పంచాయతీలుగా చేయడం వల్ల ఈ గ్రామాలు అభివృద్ధిలో వెనకబడి పోయాయని ఈ రెండు గ్రామాలు ఆర్థికంగా వెనుక బడి వున్నందున ఈ గ్రామాలు త్వరలో మున్సిపాలిటి కాబోతున్నశుభ సందర్భంలో కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ కీ మూడు, నాలుగు కిలోమీటర్లు దూరములో ఉన్న మా గ్రామాలను విలీనం చేయాలని ఎమ్మెల్యే దంపతులకు సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్ లో ఇరువురు గ్రామస్థులు కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఇట్టి విషయం పై వారు సానుకూలంగా స్పందిస్తూ దీనికీ గాను ఎమ్మెల్యే ఈ రెండు గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే బాధ్యత నాది అని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్య పసుపులేటి శ్రీనివాసరావు తండు రాములు జంగం నరసింహారావు కిట్టం శెట్టి కొండలరావు వాడపల్లి శ్రీనివాసరావు కిట్టం శెట్టి నరసింహారావు బుర్రు వీరయ్య పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## –సంతాపం ప్రకటించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).–**

మన్మోహన్ సింగ్ మరణం దేశానికీ తీరని లోటు సిపిఐ రాష్ట్ర సమితి కమిటీ సభ్యులు కే. సారయ్య అన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సిపిఐ ఇల్లందు డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఒక అధ్యాపకు డిగా తన ప్రస్థానం మొదలు పెట్టి దేశం తలఎత్తుకొని నిలిచేలా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి,ఆర్థిక వేత్త అని కొనియాడారు.అయన మరణం భాదాకరమని,తన జీవితాంతం భారత దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించి భారత దేశం ఈరోజు గర్వించేంత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి అని పేర్కొన్నారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, పనికి ఆహార పథకం, సమాచార హక్కు చట్టం, నిర్బంధ బాలికల విద్య లాంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా మన మాజీ ప్రధాని పి వి హయాంలో వచ్చిన ఆర్థిక సంక్షోభం నుండి దేశాన్ని గట్టేక్కించిన దీశాలి, ఎన్నో పాలన పరమైన సంస్కరణలతో దేశాన్ని సమన్నత స్థానంలో నిలబెట్టిన పాలనాకోవిధులని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడత ఐలయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాసశ్రీనివాస్ రావు, ఉపాద్యక్షులు దాసరి రాజారామ్, కొంగర వెంకటేశ్వర్లు, కొరిమి సుందర్, సంజీవ చారి, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బొల్లి కొమరయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# అనుమతులు నిల్.. అక్రమ నిర్మాణాలు ఫుల్

**–చోద్యం చూస్తున్న అధికారులు, –ముడుపుల కోసమే మౌనమా?**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**

మండలంలో అక్రమ కట్టడాలు,నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలని,నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వారిపై కఠినంగా వ్యవప ారించాలని చెబుతున్న ఉన్నతాధికారుల మాటలు వట్టి మాటలుగానే కొట్టి పడేస్తున్నారు మండల అధికారులు.మండలంలో అక్రమ నిర్మాణాలు చూస్తుంటే అనుమతులు నిల్..అక్రమ నిర్మా ణాలు ఫుల్ అన్న చందంగాతయారయింది.ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాల జోరు కనిపిస్తుంది.వీటికి తోడు పెంట్ హౌస్ లో విరివిగా నిర్మించుకుంటున్నారు. భవిష్యత్తు అవసరాలకు,పార్కింగ్ కోసం స్థలం కొంతమేర వదలాల్సి ఉండగా సెట్ బ్యాక్ ఎక్కడ కనిపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.లోపించిన అధికారుల పర్యవేక్షణ కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్ ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని వదలాల్సి ఉంటుంది.అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోనే సెట్ బ్యాక్ ఎంత వదలాలి అనే విషయం స్పష్టంగా ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలు పూర్తయ్యే వరకు పట్టించుకోక పోవడంతో ఆయా ప్రాంత వాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి.జి ప్లస్ టు కి అనుమతులు తీసుకొని జి ప్లస్ త్రీ,ఫోర్ నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు చేప ట్టుతున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతి నిధులు తమకేమి పట్టిందిలే అన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. రోజురోజుకు బహుళ అంత స్తుల నిర్మాణాలు పెరుగుతున్న అధికారులు చోద్యం చూస్తూ ఉండి పోవటం వెనుక ముడుపుల కోసమే మౌనమా అన్న అనుమానం కలుగు తుందని స్థానికులు అంటున్నారు.దీంతో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.



**చర్యలు తీసుకుంటాం:– కృష్ణారావు**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై నోటీసులు చర్య లు తీసు కుంటా మని మేజర్ పంచాయతీ ఈఓ కృష్ణారావు తెలిపారు.



మేజర్ పంచాయతీ ఈవో కృష్ణారావు

# సింగరేణి గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె..

## –ఉగ్యోగభద్రత,కనీస వేతనాలు కల్పి ఇవ్వాలి – సీఐటీయూ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్27) మండలంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కనీసవేతనం,ఉద్యోగ భద్రత హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమ్మెలో గ్రామపంచాయతీల కార్మికులు పాల్గన్నారు.ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సమ్మె కార్మికుల నుద్దేశించి సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత – ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా నిర్బంధాలు ప్రయోగిస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలలో గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 23000/– అమలు,బకాయి వేతనాలను చెల్లింపు,ఉద్యోగ భద్రత,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలను కల్పనపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల కార్మికులు పూర్తిస్థాయి సమ్మెలోకి వెళ్లడానికి వెనకాడరన్నారు. ఈ సమ్మెలో జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే హుస్సేన్,చాదరాసిపల్లి నాగేశ్వరం ావు, బోళ్ల కొమరయ్య,గుగులోతు శ్రీను, మురళి,చైతన్య, నగేష్, రాంబాబు, వెంకన్న, ఉమా, మంగమ్మ, కోటేష్, యాదగిరి ,ఉపేందర్, హిట్లర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జనరల్ మేనేజర్ కృష్ణయ్యను సత్కరించిన ఈసం నరసింహారావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**

ఇల్లందుకు కొత్తగా వచ్చినటువంటి సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్యను శుక్రవారం తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈసం నరసింహారావు మాట్లాడుతూ మొదటిసారి ఇల్లందు ప్రాంతానికి ఒక ఆదివాసి గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఈసం కృష్ణయ్య జిఎంగా ఉన్నతస్థాయి ఉద్యోగంలో రావడం చాలా సంతోషంగా ఉందని ఆదివాసి ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ ప్రాంత సింగరేణిని ఎంతో అభివృద్ధి పథంలో నడపాలని నిరుద్యోగ యువతీ యువకులకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. తన మార్గదర్శకంలో పుసపల్లి ప్రాజెక్టు త్వరితగతిన ప్రారంభం కావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–**

ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సిఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు.మన్మోహన్ సింగ్ తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు.

# అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదేం వీరయ్యను శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2017 నుండి 2023 వరకు బీడీ ఆకుల బోనస్ పెండింగ్ లో ఉందని, వెంటనే లబ్ధిదారులకు బోనస్ను మంజూరు చేయించాలని వినతి పత్రంలో పేర్కొని అందజేశారు. త్వరలోనే బీడీ ఆకుల బోనస్ను ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదల వెంకన్న, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చల్ల పుల్లయ్య, వన సంరక్షణ సమితి అధ్యక్షులు చేదురుపల్లి రాములు, నాయకులు నల్లబెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**-వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ - మాజీ ఎంపీ నామ**

**-భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు మన్మోహన్ సింగ్ - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. 15వ లోక్ సభ లో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయం లో పలు విషయాలు పైన మన్మోహన్ సింగ్ ను నేరుగా కలిసి చర్చించడం తో పాటుగా, లేఖలు రాయడం జరిగిందన్నారు. 2010 లో తీవ్రమైన జల్, కీలా తుఫాను వలన అకాల వర్షాలు పడి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వరి, పత్తి పంటలు దెబ్బతింటే ఆ రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని లేఖ రాయడం తో పాటు, ప్రధాన మంత్రి సహాయనిధి ద్వారా ఉమ్మడి జిల్లాలో పలువురికి వైద్య ఖర్చులు కింద ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందన్నారు. నాడు టీడీపీ అధినేత చంద్రబాబు రైతులు కొరకు దీక్ష చేస్తుంటే ఈ విషయమై మన్మోహన్ సింగ్ ను కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆయన హాయంలోనే లోక్ సభ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాను తొలి ఓటు వేసాను అని, అంతే కాకుండా అనేక మార్లు వివిధ సమస్యలు పైన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు.ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో



మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మనోమ్మహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది" అని నామ అన్నారు.

# హర్యాన "51వ జాతీయ సైన్స్ ఫేయిర్"లో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు

**-రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

సైన్స్ ఫేయిర్‌లో జాతీయ స్థాయికి ఎన్నికైన స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు డి.శ్రీవల్లి, జి.గాయత్రి స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్‌లో తమ "బేబి మానిటరింగ్ సిస్టం" ప్రాజెక్ట్‌ను ప్రదర్శించినారు. స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకించి తెలంగాణ నుంచి ఎంపికైన ఖమ్మం రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులచే నిర్మించి, ప్రదర్శించబడిన "బేబి మానిటరింగ్ సిస్టం" ప్రాజెక్ట్‌ను సందర్శించి సమాజంలోని సమస్యల పరిష్కారానికి నూతన ఆలోచనలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిరచి చిన్న పిల్లల సంరక్షణను దూర ప్రాంతాలలో, ఉద్యోగాలలో ఉన్న తల్లిదండ్రులు మానిటరింగ్ చేసుకునే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, సౌత్ ఇండియా లెవల్‌లో ప్రతిభను చూపి జాతీయ స్థాయికి ఎంపికైన తెలంగాణ విద్యార్థులు డి.శ్రీవల్లి, జి.గాయత్రి ,గైడ్ టిచర్స్ బి.హరికృష్ణ , యం.జ్యోత్స్నలను అభినందించారు. జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులను నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహిస్తూ విద్యాబోధన చేస్తున్న



రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సంధర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ జాతీయ సైన్స్ ఫేయిర్‌లో "బేబి మానిటరింగ్ సిస్టం" ప్రాజెక్ట్‌ను రూపొందించి ప్రదర్శించిన విద్యార్థినులను అభినందించిన హర్యాన గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసారు. వారి ప్రశంస విద్యార్థులకు, యాజమాన్యానికి ఎంతో ఉత్సాహాన్ని, ప్రోత్సహాన్ని కలిగించిందని భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులను తిరుగులేని శక్తిగా సిద్ధం చేస్తూ జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు మంచి ప్రణాళికతో విద్యాభోదన చేస్తామని తెలియజేసి విద్యార్థినులను అభినందించి జాతీయస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి గ్రామంలో మాజీ ప్రధానికి మన్మోహన్ సింగ్ ఘనంగా నివాళ్లు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్27)భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళ్లు ఆర్పించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.గొప్ప ఆర్థిక వేతను కోల్పోవటం దేశానికి తీరని నష్టమన్నారు.ఈకార్యక్రమంలో పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్,వాణిజ్యవిభాగం జిల్లాఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్,నాయకులు వాంకుడోత్ గోపాల్,ఎండీ.హనీఫ్, తేజావత్ బాబురావు,షఫీ,తాజుద్దీన్, షంషుద్దీన్,బానోత్ రాంచందర్, వాంకుడోత్ గాంధీ,సక్రు,భూక్యా బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి పట్ల మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సంతాప సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాప సభలో పలువురు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని వారు అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు అని అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు.నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో మన్మోహన్ సింగ్‌కు జర్నలిస్టుల నివాళ్ళు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కూసుమంచి జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో కూసుమంచి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది" అని జర్నలిస్టులు, నాయకులు అన్నారు.జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గరిణె నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, ఇరుగు శ్రీనివాస్,కొమ్ము ప్రభాకర్,వెంకటేశ్వర్లు, గోవిందా వెంకట్, మోహన్ రావు, వెంకట్ రెడ్డి, కొమ్ము ప్రసాద్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ. ఖలీమ్, బానోతు శ్రీనివాస్, బానోతు రాములు నాయక్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లికి మంత్రి పొంగులేటి వరాలు

**– సీసీ రోడ్ల శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత**

**– పెనుబల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అధికారులకు ఆదేశం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సరఫరా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపీ రఘురామిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, భారీ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పెనుబల్లి మండలంలో 105 మంది, కల్లూరు మండలానికి సంబంధించిన 52 మంది కళ్యాణ లక్ష్మి లను చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వర రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పొంగిలేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల హామీల్లో ఆడపడుచులకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని మంత్రి పొంగులేటి అన్నారు. కానీ గత ప్రభుత్వంలో చేసిన అప్పుల భారం ఆడపడుచులు అర్థం చేసుకోవాలని అన్నారు. రాబోవు రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ పథకాలు ప్రజలకు కచ్చితంగా ఇందిరమ్మ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గానికి 5 వేలు ఇందిరమ్మఇల్లు మంజూరు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మంత్రి పొంగిలేటిని కోరారు. మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి నియోజకవర్గానికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. పెనుబల్లి మండల కేంద్రం అభివృద్ధి కోసం స్థానిక నాయకుల అభ్యర్థనలను సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా పెనుబల్లి గ్రామానికి మంత్రి వరాల జల్లు కురిపించారు. పెనుబల్లి గ్రామంలో ఎక్స్టెన్షన్ రోడ్డు, ఇరువైపులా



డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఎమ్మెల్యే సిఫార్సుతో నగర పంచాయతీకి చేసేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ కు భవన నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా సంబంధిత అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తాసిల్దార్, ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, రాజీబోయిన కోటేశ్వరావు, చీకటి రామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, చీకటి నరసింహారావు, పసుమర్తి విశ్వనాథ్, పాకలపాటి సతీష్, భుక్యా కృష్ణవేణి, షేక్ కరీముల్లా, పోతురాజు కిషోర్, రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, వంగా దామోదర్ రావు, మేకతోటి కాంతయ్య, గోగినేని రమేష్, ఈడ కమలాకర్, కావిటి సత్యనారాయణ, కావిటి శ్రీను, సురేష్ నాయక్, పిల్లి నవజీవన్, మామిళ్ళ సత్యనారాయణ, బల్లి కాసులు, దొంతు మాధవరావు, కర్రీ సదా, వంకాయలపాటి పవన్, ఆళ్ల నరేందర్, ఆళ్ల రాజా, దూదిపాళ్ల ప్రసాద్, కర్రి కమలాకర్, మువ్వా అశోక్, వెంకటరెడ్డి, వీరబోయిన ప్రకాష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, మల్లెల రాజా, కుక్కా తిరుపతిరావు, ఐలూరు రామకృష్ణా రెడ్డి, గోదా రాములు, బుజ్జి గాని నాగేశ్వరరావు, గాయం రమేష్, అలుగోజు నరసింహ రావు, వేముల కృష్ణయ్య, గోదా చెన్నారావు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపి, నివాళులు అర్పించిన

**–సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ . సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ ఫొటోకు పూల మల వేసి తమ ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులు అర్పించినరు. ఈ క్రమంలో మహేష్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా అని దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి అని కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు అని నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలి అని ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ నాయకులు పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాల యంలో శుక్రవారం సంతాప సభ ను నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... తన తెలివి తో దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేశారని అన్నారు. గొప్ప అర్థిక నిపుణుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, బాలాజీ, జెర్రిపోతుల సత్యనారాయణ, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మైశా శంకర్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రికి ఫర్నిచర్, వైద్య పరికరాల వితరణ

**– స్వచ్ఛంద సంస్థ, డి ఎన్ ఐ సి లైన్స్ క్లబ్ ఆర్.వి ప్రసాద్, రామ్ ప్రసాద్, దామోదర్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సమారిటన్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ సంస్థ అధినేత రామ్ కుమార్, డిఎన్ ఐ సి లైన్స్ క్లబ్ డల్లాస్, టెక్సాస్ ఆర్.వి ప్రసాద్, గుడిపాటి దామోదర్ సహకారంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రూ 1.50 లక్షలు విలువ కలిగిన ఫర్నిచర్, వైద్య పరికరాలను వితరణంగా అందజేశారు. పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి అవసరమైన ఆపరేషన్ థియేటర్ ఎక్విప్మెంట్ డిటి డొం లైట్, ఫాగ్ మిషన్, మూడు వీల్ చైర్లు, 30 కుర్చీలు, బీపీ ఆపరేటర్లు ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన తండాల ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో అనేక మారుమూల గ్రామాలలో ఆసుపత్రిలో నిర్మించి ఆసుపత్రులకు రోగులకు అవసరమయ్యే పరికరాలను దాతల ద్వారా అందిస్తున్నామని అన్నారు. అడవుల్లో నివసించే కనుమరుగవుతున్న కొన్ని కోయ జాతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ కుమార్, డాక్టర్ రంజిత్, డాక్టర్ అనిత, డాక్టర్ శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ గోపి, రాజేశ్వరి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర విచారణ వ్యక్తం

**–చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

భారతదేశ ఒక ప్రముఖ ఆర్థిక వేతని కోల్పోయిందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. కొత్త లింగాల క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన మన్మోహన్ సింగ్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ1971లో వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుడిగా ఆయన రాజకీయ ప్రయాణం ప్రారంబమైందని ఆ తర్వాత ముఖ్యమైన పదవులు అయిన చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్, ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ఎదిగారు. 1991 నుండి 1996 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రవేశాఎట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేశాయి. 2004లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించగా, సోనియా గాంధీ ఆయనను ప్రధాన మంత్రిగా నామినేట్ చేశారు. ఆయన ప్రభుత్వ హయాంలోఆయన ప్రభుత్వ హయాంలో 7.7% సగటు ఆర్థిక వృద్ధి సాధించి, పేదరికం తగ్గింపులో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పు వాళ్ల దుర్గాప్రసాద్ రాష్ట్ర అగ్రికల్చరల్ కమిషన్ డైరెక్టర్రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. కామేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే పెట్రోల్ బంక్ ఏర్పాటు

**–చెరువుమాధారం సొసైటీ చైర్మన్ దీరావత్ బాలాజీ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమ కోసమే సోసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెరువుమాధారం సొసైటీ చైర్మన్ దీరావత్ బాలాజీ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం లో సోసైటీ ఆధ్వర్యంలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మాణం కు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..గతంలో కేవలం డిజీల్ బంక్ గా ఉన్న వినియోగదారుల బంక్ ను రైతుల సౌకర్యార్థం రిటైల్ బంక్ గా ప్రభుత్వ అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు, వినియోగదారులకు పెట్రోల్ కు ఇబ్బంది లేకుండా చూసేలా పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంక్ లో ఇక నుంచి డీజీల్, పెట్రోల్ ను విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో పి. రామకోటయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది

**- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.**

**- విచారం వ్యక్తం చేసిన పెనుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, భారతదేశానికి తీరని లోటని గొప్ప ఆర్థిక వేత్తను దేశం కోల్పోయిందని పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు విచారణ వ్యక్తం చేశారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత 2004 నుండి 2014 వరకు సుదీర్ఘకాలం ప్రధానికి మంత్రిగా దేశానికి సేవలు అందించిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. నిరాడంబరుడు, మృదుస్వభావి, అజాతశత్రువు, మేదో సంపన్నుడుగా కీర్తిని పొందారని అన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేసి దేశ ఆర్థిక పురోగతిని గాడిలో పెట్టిన ఆర్థిక నిపుణుడు, రాజనీతిజ్ఞుడని మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. భారతదేశంలో పేదరికం తగ్గిందని అన్నారు. తన ప్రధానమంత్రి



హయాంలో అనేక ఆర్థిక సంస్కరణలతో భారత దేశ ఆర్థిక పరిస్థితిని ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిపారని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కి విచారం వ్యక్తం చేస్తూ మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాసరెడ్డి, చీకటి చిన్న నరసింహారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, బాపిరెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, వంగ దామోదర్, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, చిలుకు బత్తుల చెన్నారావు, షేక్ బాషా, మల్లెల రాజా, గోదా చెన్నారావు, సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించి మా కుటుంబాలను ఆదుకోండి

**- పెనుబల్లి మండల మాజీ సర్పంచుల నిరసన**

**- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెండింగ్ బిల్లులు మంజూరు చెయ్యాలని మాజీ సర్పంచ్ ల నిరసన చేపట్టారు.రాష్ట్ర మాజీ సర్పంచ్ సంఘం పిలుపు మేరకు పెనుబల్లి మండల సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో వీ.ఎం. బంజర్ రింగ్ సెంటర్ లోని గాంధీ విగ్రహానికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి పత్రం అందించారు. మాజీ సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు మందడం అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని తెలిపారు. చేసిన పనులకు నిధులు రాక అప్పులకు వడ్డీలు కట్టలేక సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు పెండింగ్ బిల్లులను మంజూరు చేసి మాజీ సర్పంచ్ ల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాన



మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మందడపు అశోక్ కుమార్, గోదా. చెన్నారావు, తేజావత్ తావు నాయక్, భూక్యా పంతులి, తడికమళ్ళ సీత, మామిడి. మైసయ్య, ఆళ్ళ. అప్పారావు, రాయపుడి మల్లయ్య, సోడె. రాంబాబు,దొడ్డపనేని. రవి, కోమటి ప్రసాద్, షేక్ గౌస్, మల్లెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ గారి అన్నయ్య, మద్దినేని శ్రీనివాస్ - రమ దంపతుల గార్ల కుమార్తె కల్పన - లక్ష్మణ్ వివాహావేడుక గురువారం ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ కన్వె న్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా పర్యటన కార్యక్ర`మంలో బిజీగా ఉన్న ఈ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గార్లు, సత్తుపల్లి పర్యటన ముగిం చుకుని, అనంతరం రాత్రి వరుడు స్వగ్రామం అయిన కొనిజర్ల లోని వారి స్వగృహానికి వెళ్లి కల్పన - లక్ష్మణ్ నూతన వధూవరులన ఆశీర్వదించారు. సార్ వధువు కల్పన అన్నయ్య కూతురు అంటూ మంత్రి పొంగులేటి కి పరిచయం చేసిన తాటికొండ కిరణ్. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి నూతన వధూవరులతోపాటు కుటుంబ సభ్యులతో సరదాగా కాసేపు ముచ్చటించారు.నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సురేష్ నాయక్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కేలోతు సురేష్ నాయక్ ఎన్నిక య్యారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ ఆశీస్సులతో పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ తండా గ్రామానికి చెందిన సురేష్ నాయక్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆదేశాలను అనుసరిస్తూ యువతను ప్రోత్సహిస్తూ పార్టీకి అనుగుణంగా పనిచేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారి ఆశీస్సులతో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఎమ్మెల్యే రాగమయి, దయానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పెద్దలు, ఏఎంసి ఉపాధ్యక్షులు రాజబోయిన కోటేశ్వరరావు సహాయ సహకారాలతో నడిచి తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని రాబోవు ఎన్నికల్లో తనవంతుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని సురేష్ నాయక్ తెలిపారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోదుగు గోవింద్‌కు గానకోకిల పురస్కారం

**వైరా టౌన్(సూర్యన్యూస్) డిసెంబర్ 27:**



జిల్లాకు చెందిన సీనియర్ జానపద కళాకారుడు కవి, రచయిత మోదుగు గోవింద్ కు శుక్రవారం గాన కోకిల పురస్కారం లభించింది. హుస్నాబాద్ పట్టణంలో రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్య ంలో నిర్వహించిన పురస్కారాల ప్రధా నోత్సవం లో మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సంస్థ నిర్వాహకులు మేకల చంద్రశేఖర యాదవ్, సుదర్శన్ మార్వాడి, రమేష్, కొమిరె వెంకన్న, సీతారాములు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని గోవిందరా వు అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గొంగళి,గజ్జ కట్టి తెలంగాణ ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ సాధన కోసం పాదయాత్ర నిర్వహించి , రైలు రోకో,మిలియన్ మార్చ్, వంటావార్పు తదితర ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాకారమైన తర్వాత తెలంగాణ సారధి ఉద్యోగం రాకపోయినప్పటికీ చలించకుండా సొంతంగా ప్రైవేటు కళా ప్రదర్శనలలో పాల్గొంటూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కళనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న మోదుగు గోవిందరావు కు ఈ పురస్కారం లభించింది.గాన కోకిల పురస్కారం అందుకున్న మోదుగు గోవిందరావు ను జిల్లా కు చెందిన పలువురు కళాకారులు,సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులు ఆందోళన చెందనవసరం లేదు

**-చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**-రాజారాంపేట సోసైటీ చైర్మన్ డి.బాలాజీ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సొసైటీ పరిధిలోని రైతులు ఆందోళన చెందనవసరం లేదని రాజారాంపేట సోసైటీ చైర్మన్ డి.బాలాజీ పేర్కొన్నారు.మండలం లోని మంగాపురంతండా లో ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు... కాంటాలు వేగవంతంగా చేపట్టాలని సిబ్బంది ని అదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సోసైటీ పరిధిలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగంగా చేపట్టినట్లు తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతు పండించిన ప్రతీ చివరి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వస్తున్నందున్న రైతులు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధి లో మిగిలిన దాన్యం ను శర వేగంగా కాంటాలు వేసే నిజంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతుల కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రామకోటయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇక లేరు

**-దేశానికి ఆయన చేసిన సేవలు ప్రజలు మరువలేరు**

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



భారతదేశపు ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను ప్రజలు ఎన్నడూ మరవలేరని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక నిపుణుడని అన్నారు. భారతదేశానికి ప్రధానమంత్రిగా రాజకీయంగా ఆర్థికంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. మన్మోహన్ సింగ్ మర ణం కాంగ్రెస్ పార్టీకి తెరని లోటు అని అన్నారు. ఆయన చేసిన సేవలు భారత దేశ ప్రజలు ఎన్నడూ మరవరని చెప్పా రు.

భారత దేశ ఆర్థిక స్థితిగతులు ఎరిగి దేశాన్ని నడిపించిన నాయకుడు మన్మో హన్ సింగ్ అని తెలిపారు. అలాంటి నాయ కుడు మరణించడం భారతదేశ ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆ కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలిసి తెలియజేశారు.

---

# నిశ్చితార్థం వేడుక మహెూత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయకమిటీనాయకులు

**-ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయకమిటీనాయకులు**

**వంగూరి ఆనందరావు మాదిగ**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ముదిగొండ మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో మొండితోక ఏసు ( నరసయ్య ) మొండితోక ఎల్లమ్మ ( లక్ష్మి ) దంపతుల ప్రథమ పుత్రిక మౌనిక నిశ్చితార్థ వేడుక మహెూత్సవములో నేడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ పాల్గొని వధువు మౌనికను వరుడు సంతోష్ కుమార్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ నేడు ఈ నిశ్చితార్థ వివాహ వేడుక మహెూత్స వంలో పాల్గొనటం చాలా సంతోషదాయకంగా ఉన్నదని తెలియజేసినారు ఈ నిశ్చితార్థ వేడుక ద్వారా దాంపత్య జీవితం లో ఒకటిగా జీవించబోతున్న నవ దంపతులు మౌనిక సంతోష కుమారులు వారి జీవితంలో అరమరికలు లేకుండా దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తూ సమాజంలోని అందరికీ ఆదర్శంగా నిలవాల నీ ఈ సందర్భంగా కోరినారు ఈ వివాహ నిశ్చితార్థ వేడుక మహెూత్సవంలో ఎంఎస్పీ జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ సతీమణి వంగూరి మరియమ్మ అల్లుడు మానుకొండ రవి కుమార్తెలు మానుకొండ మనీషా వంగూరి బ్యూలా మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

---

# 30న దేశవ్యాప్తంగా వామపక్షాల నిరసన

**౨ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో అంబేద్కర్ను ఉద్దేశించి కేంద్ర హెూంమంత్రి అమిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30న వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేశ్ తెలిపారు. శుక్రవారం సత్తుపల్లిలోని రావి వీరవెంకయ్య (ప్రజా సంఘాల) భవన్లో రమేశ్ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. అమిత్షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తఫ్ చేస్తూ ఆయనపై ఛార్జ్ షీట్ ఓపెన్ చేయాలని రమేశ్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చేలా అమిత్షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. 400 సీట్లు ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తామని గతంలో ప్రధాని మోడీ అనడంలో అంతర్యమేమిటని రమేశ్ ప్రశ్నించారు. సీట్లు తగ్గినా రాజ్యాంగాన్ని మార్చాలని మరింత దూకుడుగా బీజేపీ వ్యవహారశైలి ఉందన్నారు. ఇటీవల డిల్లీలోని ఓ యూనివర్సిటీలో రామాయణాన్ని సబ్జెక్టుగా ఉండాలని వీసీ సమక్షంలో పాలక మండలి తీర్మానం చేయడం కూడా జరిగిందన్నారు. చిన్నపిల్లల మెదళ్లను తొలిచే విధంగా ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా రుద్దుతూ మనుధర్మం వైపు ప్రజలను ముందుకు తీసుకెళ్లేందుకు కాషాయదారులు కుట్రకు పూనుకున్నారని రమేశ్ ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని గతంలో ఆర్ఎస్ఎస్ విశ్వసించలేదన్నారు. 75 యేళ్ల భారత రాజ్యాంగానికి విషమ పరీక్ష ఏర్పడిందని, ఆర్ఎస్ఎస్, బీజేపీ నుంచి రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి ఉందని రమేశ్ అందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ అనంతరం మతతత్వాన్ని కూడా తీసుకొచ్చేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ స్కెచ్ వేసిందని రమేశ్ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, అంబేద్కర్ పై అమిత్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా, డివిజన్, మండల వ్యాప్తంగా 30న దేశ వ్యాప్తంగా వామపక్షాలు చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో మతాలు, కులాలు, రాజకీయాలకతీతంగా ఇతర బూర్జువా పార్టీలు, మేధావులు, విద్యావంతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని రమేశ్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతుసంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సప్పిడి భాస్కర్ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి మిర్చి రైతులు కుదేలయ్యారు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





వరుణుడి ఆట అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. పంట చేతికొచ్చి కల్లాల్లో, పంట అమ్ముకునే సమయానికి అకాల వర్షం మిర్చి రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది దిగుబడితో పాటు మిర్చి గిట్టుబాటు ధర లేదు అనే ఆవేదనలో ఉన్న ఉన్న రైతులకు అకాలవర్షాలు ఆందోళనను మిగిల్చాయి. మండలాల్లోని పిండిప్రోలు గ్రామంలోని మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాలతో నష్టపోయిన తమకు న్యాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. వరుసగా విరుచుకుపడుతున్న వానలతో తడిసిన ఆరేలోపే మళ్లీ వర్షం కురుస్తూ అన్నదాతలను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఉక్కిరిబిక్కిరి చేస్తుండగానే అంతలోనే దంచికొడుతున్న వానలతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. గత మూడు రోజులుగా కురిసిన వానకు తిరుమలాయపాలెం మండలంలోని మిర్చి రైతులకు అపార నష్టం కలిగింది. నీళ్లలో తేలియాడాయి. కష్టపడి పండించిన పంట నీటి పాలవటంతో పెట్టుబడి కుడా వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు

# నూతన వధువరులను ఆశ్వీరదించిన జర్నలిస్టులు నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు - మాలతీ దంపతుల కుమార్తె - సందీఫ్ నూతన వధువరులను జర్నలిస్టులు ఆశ్వీరదించారు. శుక్రవారం జరిగిన రిస్పెషన్ వేడుకలలో పాల్గొన్నారు. నూతన వధువరులను దీవించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పెంటమళ్ల కోటయ్య,తుమ్మా ఉపేందర్,మల్లేల ఉపేందర్, మల్లేబోయిన ఉపేందర్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తదితరులు రిస్పెషన్ వేడుకలలో పాల్గొన్నారు.

# సాగులో ఉన్న ప్రతి ఎకరాకు భరోసా అందించాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వైరా సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి వైరా మండలం గోలెన్ పాడ్ గ్రామం రైతు మహాసభ లో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అందించిన రైతు బంధు సాగు లో లేని భూములకు ఇచ్చి ఉంటే అట్టి భూములకు రైతు భరోసా నిలుపుదల చేయవచ్చు కానీ సాగు లో ఉన్న భూములకు కోత విధించడం వల్ల రైతులకు, వ్యవసాయం కు నష్టం అన్నారు, ప్రభుత్వం రోజు కో రకం గా లీకులు ఇవ్వడం ద్వారా రైతులను గందరగోళం కు గురి చేస్తున్నారని అన్నారు,31 రోజులుగా నిరాహారదీక్ష లో ఉన్న పంజాబ్ రైతు నాయకుడు జగ్జత్ సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలి అని అందుకు కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చ తో చర్చలు జరిపి రైతులు డిమాండ్ నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి నల్లమోతు వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్ రాజేంద్ర ప్రసాద్, రాజబాబు, కంచర్ల శ్రీనివాసరావు, కోణితన ధర్మారావు, చంద్ర ప్రసాద్ వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా రంగంలో పెను మార్పులు చేసేందుకు కృషి

## శాస్త్ర సాంకేతిక రంగాలపై కూడా విద్యాబోధనకు శ్రీకారం

## సింగరేణి అధికారులు సూచనలతో ముందడుగు వేస్తున్న గుండా శ్రీనివాస్



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో నిర్వహిస్తున్న విద్యావ్యవస్థలో పెను మార్పుల కోసం ఆ శాఖకు సెక్రెటరీగా పనిచేస్తున్న గుండా శ్రీనివాస్ ప్రయత్నం కొనసాగిస్తున్నారు. ఈనేపద్యంలోని విద్యాశాఖ కు సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం శ్రీనివాస్ ఎంతగానో కృషి చేస్తున్నారు. సంస్థకు అనుబంధంగా ఉన్న కళాశాలలు విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి సక్రమార్గంలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానాల కు ఎదగాల నే లక్ష్యంతో శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారు. సింగరేణి విద్యాశాఖలో నిర్వహించ తలపెట్టిన భవిష్యత్ ప్రణాళికలను రూపొందించి అధికారుల సూచనల మేరకు ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే సింగరేణి విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయాల్లో శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన విద్యను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తున్నారు. తొలుత 2025 నుంచి ఇస్రో అంతరిక్ష శాస్త్ర సాంకేతిక రంగంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. తొలుత సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో నీ విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# కళాకారుడు రవి ప్రసాద్‌కు సన్మానం

## అవార్డు అందజేత



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రమైన బూర్గంపాడు లో అంబేద్కర్ కాలనీకి చెందిన కళాకారుడు తోకల రవి ప్రసాద్ ను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి, సత్కరించి అవార్డును అందజేశారు. శుక్ర వారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఐదు జి ల్లాల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్న కళాకారులకు సన్మానించి అవార్డు ప్రకటిం చారు. మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా తోకల రవి ప్రసాద్ ను సన్మా నించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అవార్డు సన్మాన గ్రహీత తోకల రవి ప్రసాద్ మాట్లాడుతూ తనను గుర్తించి సన్మానించి అవార్డు అందజేసి న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. బూ ర్గంపాడు కళాకారుడు రవి ప్రసాద్ ను సన్మా నించి అవార్డు అందజేయడం పట్ల పలువురు అభినందించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

## ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపిన జేఏసీ జీపి కార్మికులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్,సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఏ. నబి,టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధనకై కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం ఇల్లందు మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ సంపూర్ణంగా సమ్మెలో పాల్గొని ఎండిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు హామీలిచ్చి నేడు విస్మరించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బంధం నాగయ్య, తాళ్లూరి కృష్ణ, రామిశెట్టి నరసింహారావు, నజీర్ అహ్మద్, బి.లక్ష్మణ్, ఆర్.మోహన్ రావు, ఆర్.కె, కిరణ్, బి.కిషోర్,బి.తిరుపతి, సుమలత పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్- కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )–** భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.దేశ 14 వ ప్రధాన మంత్రిగాలి పరిపాలన సాగించి, దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నో పురస్కారాలు అందుకున్న మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మరణించారు.పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.మన్మోహన్ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990 వ దశకంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ ఇన్ని ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100 రోజులు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌లి వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థిక మంత్రిగా, ప్రణాళికా సంఘం చైర్మన్ గా, ఆర్ బి ఐ గవర్నర్ గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయపడాలని అన్నారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, %% వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్ రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కందుకూరి రాము, ఎస్ కె చాంద్ పాషా, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, హెచ్ మధు, గంధం నర్సింహారావు, జాలే కరుణాకర్ రెడ్డి, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, ఎస్ కె బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు, గుగులోత్ బాలు, భూక్యా రాములు, జర్పుల లింగ్యా నాయక్, కటుకూరి శేఖర్, ఎస్ కె అజారుద్దీన్, దేవా, గంగపురి శేఖర్, జక్కుల రాము, నగేష్, మరి వెంకన్న, అజిత్, భగ్య, బి మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దే – రజాక్

## గొప్ప నాయకుడిని కోల్పోయాము



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)–** మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)మరణం పట్ల ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు, సెక్రటరీ జనరల్ ఆదేశానుసారం మైన్స్, ఓపెన్ కాస్ట్, సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో నివాళులర్పించాలని ఆదేశం ఇవ్వడం తో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రగతివనం ఆవరణలో శుక్రవారం ఐఎన్టి యుసి నాయకులతో కలిసి కీ.శే.లు, డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో మంచి నాయకుడిని కోల్పోయామన్నారు . మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ క్రమంలో ఐఎన్టియుసి నాయకులు అందరూ వేదికగా ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, గోపు కుమారస్వామి, డి. శంకర్ బాబు, సిహెచ్.సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, పోశం శ్రీనివాస్, ఎం,కొమురయ్య , నాయకులు శ్రీమన్నారాయ ణ, బి. గోపాల్, లెనిన్ బాబు, గజ్జి శ్రీనివాస్, మంగ రమేష్, క్రాంతి కుమార్, డి శ్రీనివాస్, కే కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, టి రమేష్, సీతారాం, సిహెచ్ నరేష్, దాసరి రవీందర్, మహమూద్, రెడ్డి బ్రదర్స్, రెహమాన్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పర్వతనేని వరప్రసాద్ సంతాపం

## వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ పర్వతనేని వరప్రసాద్

## నిబద్ధత గల నాయకుడు మన్మోహన్ సింగ్ పర్వతనేని వరప్రసాద్



**దమ్మపేట ,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ శు క్రవారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం చాలా బాధాకరం అంటూ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పర్వతనేని వరప్రసాద్ కొనియాడారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు.ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ అన్నారు.

# దేశం గొప్ప ఆర్థిక మేధావిని కోల్పోయింది

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వెంకటరెడ్డి నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుత పాకిస్తాన్ లోని పంజాబ్ లో మన్మోహన్ జన్మించారని, ఉన్నత చదువును అభ్యసించి కళాశాల అధ్యాపకులుగా బాధ్యతలు చేపట్టి అంచలంచలుగా ఎదుగుతూ 1982 నుంచి 85 వరకు ఆర్బిఐ గవర్నర్ గా సేవలందించారని తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధాని గా 1991,96 సమయంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా సేవలందించారని,2004 నుంచి 2014 వరకు భారత ప్రధాని గా ఎన్నికై రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికైన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ల తదుపరి కాంగ్రెస్ నేతగా స్థానం సంపాదించారని తెలిపారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ ఐదు పర్యాయాలు అస్సాం రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారని,1987 లో పద్మ విభూషణ్ అందుకున్నారని,13వ భారత ప్రధాని,ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ మరణం పట్ల యావత్ దేశ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందిందన్నారు. గొప్ప ఆర్థిక మేధావిని దేశం కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణాన్ని చింతిస్తూ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని వేల్పుల నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మాజీ ఉప చైర్మన్ దేవరకొండ కిరణ్, మాడుగుల నాగరాజు, నరసింహారావు, కొమ్మిని నాగేశ్వరరావు, పత్తిపాటి మోహన్, దినేష్, గోపి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే



**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)**– మండల పరిధిలో పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆనందాపురం గ్రామంలో రావులపెంట శ్రీను సరోజిని దంపతుల కుమారుడు సంపత్, భవాని మల్లెల మడుగు లో నరసింహాచారి పద్మ దంపతులకు కుమారుడు సతీష్, శ్వేత నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూరగాయల విక్రయదారులకు సమావేశం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల విక్రయదారులకు శనివారం ఉదయం 11 గంటలకు ఇల్లందు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు సంబంధించి ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనదని ఈ సమావేశానికి కూరగాయ విక్రదారులు, ఇతరులు హాజరుకావాలని ఇల్లందు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై తమ పేరును నమోదు చేసుకోగలరని ఆయన కోరారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

### సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం మండల కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో పంచాయితీ కార్మికులు నిరసన చేపట్టారు. ఈనెల 27,28 తేదీల్లో జరుగుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా జూలూరుపాడు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు.పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని,గ్రామాలలో పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా,వీధి లైట్లు,డంపింగ్ యార్డ్,హరితహారం,పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు ,డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నారన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారని, 2018 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 51 ని విడుదల చేసి,సిబ్బంది వేతనాలను రూ 8,500 లకు పెంచిందని,వేతనాలు పెంచుతూనే పంచాయితీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.మల్టీపర్పస్ విధానాన్ని తెచ్చిన అనంతరం ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు.ఇతర పనులపై వారికి నైపుణ్యం లేమితో అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని, జూలూరుపాడు మండల పరిధిలో చింతల తండా గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు భూక్య తరుణ్ ప్రమాదవశత్తు మరణించాడని తెలిపారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.పంచాయితీ అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,ఉద్యోగ భద్రత కల్పించాలని,రీటైర్మెంట్ బెనిఫిట్ రూ 5 లక్షలు చెల్లించాలని, ఇన్సురెన్స్,ఇ.ఎస్.ఐ,పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని, చనిపోయిన,అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.గ్రామపంచాయతీల్లో కార్మికులకు వేతనాలు అందడం లేదని, వారి కుటుంబ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వం వెంటనే వేతనాలు అందే విధంగా చూడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు ఎదులాపురం గోపాలరావు, యాసా నరేష్, ఎస్ కె చాంద్ పాషా,రాయల సిద్దు, ఈరియా, లాలయ్య, సంజీవరావు, వినోద్, హనుమంతరావు, నరసింహారావు, శివ, నాగు, సామెల్, శివకృష్ణ, లచ్చయ్య, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని, ఆయనకు మరణం లేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఆర్థిక వేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక సేవలందించారని కొనియాడారు. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో తన ఆలోచనా విధానంతో అనేక సంస్కరణలు చేపట్టి దేశాన్ని కాపాడారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించి రెండుసార్లు భారత ప్రధాని అయ్యారన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవ,ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన మృతి దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షుడు దేవా నాయక్ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు,బండ శ్రీను, లక్ష్మయ్య, సంజయ్, సర్దార్, శివ, ఉండేటి ప్రసాద్, భానోత్ రవి,బద్రు, చందర్ సింగ్ నాగేశ్వరరావు, నరసయ్య, వెంకన్న, కృష్ణార్జున రావు, హనుమంతు,శివాజీ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం

### దేశం ఆర్థిక వ్యవస్థను మార్చిన పితామహుడు మన్మోహన్ సింగ్

### సంతాపం ప్రకటించిన జిల్లా నేత దొండపాటి శ్రీనివాస్(వాసు)



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత అరుదుగా ఉన్న నేతల్లో ఒకరని దొండపాటి శ్రీనివాసరావు (వాసు) పేర్కొన్నారు. ఒక ప్రకటనలో వాసు మాట్లాడుతూ వృద్ధాప్య సమస్యలతో మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమని,గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన ఆర్బిఐ గవర్నర్ గా సేవలందించారని తెలిపారు. అనంతరం రాజకీయాల్లో ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మార్చి,దేశాన్ని గ్లోబల్ మార్కెట్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004,14 వరకు దేశ ప్రధానిగా రెండు పర్యాయాల పదవీ కాలాల్లో భారత ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించి భారతదేశాన్ని ప్రపంచంలో ఆర్థికంగా బలపడిన దేశాల్లో మూడవ స్థానంలో నిలిపిన ఘనత మన్మోహన్ సింగ్ దని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో ఆయన ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయని, నాడు ప్రజలకు సమాచార హక్కు చట్టాన్ని,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ప్రజల ఆర్థిక వ్యవస్థను మార్చిన పితామహుడని తెలిపారు. అంతటి మహా మేధావిని దేశం కోల్పోయిందని మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ పద సంచలనం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి శత వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భముగా ఇల్లందు పట్టణములో గురువారం పరమ పవిత్ర భగవాధ్వాజాన్ని ఘోష్ తో రెండువందల మంది స్వయం సేవకులచే భారీ పదసంచలనం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ గన్వేష్ ధరించి పట్టణంలో మార్చిఫాస్ట్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు సతీష్ ఖండేల్వాల్, పాండురంగ విట్టల్, డీకే శ్రీనివాస్, రాములోనియా, వెంకట్ నారాయణ,పుణ్యనాయక్, గోపి కృష్ణ కార్యకర్తలు మామిడి జయప్రకాష్ బొద్దుల రాజేశ్వరరావు,ధీరజ్ రాజ్ పురోహిత్, గురు కృప బాలకృష్ణ, సంతోష్ శర్మ, రోహిత్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు స్వీకరించాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** –రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అందేలా లేవని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు అందని ద్రాక్షల ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని ప్రకటించి సంవత్సరం గడిచాక ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల సర్వే అంటూ హడావుడి చేస్తున్నారు తప్ప నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు కాలంలో చాలా మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం టిక్ మార్క్ చేసుకోకపోవడంతో ఇప్పుడు సర్వే సిబ్బంది ఇంటింటి సర్వేకు వచ్చినప్పుడు వారి పేర్లు లేకపోవడంతో లబ్దిదారులు మున్సిపల్, రెవిన్యూ,కలెక్టర్ కార్యాలయల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారుల ఎంపికలో అవినీతి,అక్రమాలకు చోటు లేకుండా ఉండాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇండ్ల కోసం టిక్ మార్క్ చేయని వారి కోసం కనీసం వారం రోజులు గడువు విధించైనా దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, పోలే కనకరాజు,వినయ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సి అండ్ ఎండీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**- సింగరేణి ప్రధాన కార్యాలయము, కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారమున సింగరేణి సంస్థ విజిలెన్స్ అధికారులతో విజిలెన్స్ డిపార్ట్మెంట్ కార్యకలాపాలపై సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా అయన విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ సింగరేణి లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంస్థకు వెన్నుముక అని, సంస్థ ఆస్తులను పరిరక్షించటం లో, అవినీతి అక్రమాలు అరికట్టడం లో, సంస్థ నిధులు ధుర్వినియోగం కాకుండా చూడటం లో ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు. అవినీతిని అరికట్టడం లో ఎటువంటి సవాళ్ళు ఎదురైన ధైర్యముగా ముందుకు వెళ్లాలని దీనికొరకు యజమాన్యం యొక్క పూర్తి సహకారం ఉంటుంది అని తెలిపారు. మాయమాటలు చెప్పి మెడికల్ బోర్డ్ లో అన్ ఫిట్ చేయిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఇటువంటి దందా లో పాల్గొనేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ చేపట్టవలసిన పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(ఈ, ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, విజిలెన్స్ అధికారులు డి.వీరయ్య, జి,రామ చందర్, పివిఎస్ శాస్త్రి, కే. రామ కృష్ణ, బి.సమ్మయ్య, ఎండి.హషిం పాషా పాల్గొన్నారు.

# మల్టి పర్పస్ విధానం రద్దుచేయాలి

## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

## సిఐటియూ నాయకులు కొమరం కాంతారావు



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)** : గ్రామపంచాయితీ కార్మికులకు ఎన్నికలముందు ఇచ్చిన హామీ మేరకు మల్టిపర్పస్ విధానం రద్దుచేసి.కనీసవేతనం రూ 26వేలు అమలు చేయాలని వీటిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కార్మికులు చేస్తున్న ఆందోళన పోరాటాలకు పోలీసులు ప్రయోగించి అనిచివేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం అలసత్వాన్ని నిరసిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో రెండు రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిందని మల్టీపర్పస్ ద్వారా పనులు చేయడంతో అనేక రకాల ప్రమాదాలు జరిగి పంచాయతీ కార్మికులు చనిపోతున్నారని ఫలితంగా వారి కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయని తెలిపారు పంచాయతీ కార్మికులందరికీ రూ 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని ప్రమాదాలు జరిగి మరణించిన కార్మికుల కుటుంబానికి ఇన్సూరెన్స్ తో పాటు మరొక పది లక్షల ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటాన్ని ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు పెండింగ్ లో వున్న వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయితీఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియూ నాయకులు ఉప్పలి సాంబశివరావు, గుమ్మడివెల్లీ కృష్ణ, ధనుంజయ్, శంకర్, చర్ప సాంబశివరావు, ప్రశాంత్, పాపారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**- కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం మరియు పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్చంతో స్వాగతించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం,సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయం నందు సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన ,పరిష్కార మార్గాలు తెలుస్తాయని అన్నారు.అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన సి-కెర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తునప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించడం జరిగింది. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్, పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను, సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించడం జరిగినది. అలాగే కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు.అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారి వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు.అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్, సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు, సంబంధిత సిబ్బందితో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి చిరంజీవి మరియు సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామచంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, జి. సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మౌనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టెంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్, డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

## మహిళల నెలకు రూ 2500 వందల రూపాయలు ఇవ్వాలి.

## సిపిఎం రాష్ట్రకమిటి సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్.



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... మహిళలకు నెలకు రూ 2500 లు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతిపేద కుటుంబ లో మహిళలందరికి ఈ పథకం అమలు చేయాలని దీని అమలు విషయంలో ప్రజలకు పలు అనుమానాలు వన్నాయని ఈ పథకం అమలుజరిపే విధి, విధానాలు తెలియపరచాలని డిమాండ్ చేశారు, కనీస వేతనాచట్టాన్ని అమలు చేయాలని, కార్మిక హక్కులు చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకాన్ని వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు పురుగుమందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, నిమ్మల మధు, కీసరి వెంకట్రావు,లక్ష్మీ నరసయ్య, అమల,తిరుపతమ్మ,వర్షా శ్రీరాములు, గుగులోతు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.